నానికి జ్యోతుల నవీన్ పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

ఇటీవల అనారోగ్యానికి గురైన తంటికొండ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బద్ధిరెడ్డి నానిని టిడిపి జిల్లా అధ్యక్షులు, జడ్పి మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ సోమవారం పరామర్శించారు. ఆరోగ్యంపై ఆరా తీశారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. నవీన్ వెంట గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, తండకొండ దేవస్థాన మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర, మలిరెడ్డి సిరి, దాసరి సీతారామకృష్ణ, బద్ధిరెడ్డి రవి, గెడ్డం బాబు, నాగం వెంకటపతి, పెద్దాడ వెంకన్నదొర తదితరులున్నారు.

పార్టీల జిల్లా సారథుల్లో డైలమా

వైసిపి, టిడిపి, జనసేన మూడు పార్టీలలోనూ అనిశ్చితి

పార్టీల కార్యకర్తలను వెంటాడుతున్న ఆయోమయం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రధాన పార్టీల జిల్లా సారథులను డైలమా వెంటాడుతోంది. వైసిపి, టిడిపి, జనసేన మూడు పార్టీల్లోనూ అనిశ్చితి నెలకొంది. జిల్లా సారథులు పోటీ చేసే స్థానాలపై అధినేతలు ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోవడమే దీనికి కారణం. వైసిపి జిల్లా సారథి, ఎంఎల్ఎ జక్కంపూడి రాజా రాజానగరం నియోజక వర్గానికి ప్రతినిథ్యం వహిస్తున్నారు. జనసేన జిల్లా సారథి కందుల దుర్గేష్ రాజమహేంద్రవరం రూరల్ నియోజక వర్గంపై కేంద్రీకరించి పనిచేస్తున్నారు. టిడిపి సీనియర్ నేత ఇదే నియోజక వర్గంలో రెండుసార్లు ఎంఎల్ఎగా గెలుపొందారు. టిడిపి జిల్లా బాధ్యతలు చూస్తున్న కెస్.జవహర్ పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఆయన కొవ్వూరు నుంచి టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. మూడు పార్టీలకు చెందిన కీలక నేతలకు ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోవడంతో కేడర్‌లో అనిశ్చితి నెలకొంది. అధినేతల తీరుపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఆరు జాబితాలు విడుదల చేసింది. జిల్లాలోని ఆరు నియోజక వర్గాలతో పాటు ఎంపీ స్థానానికి సైతం దాదాపుగా క్లారిటీ ఇచ్చేసింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరుతో అభ్యర్థుల పేర్లు చెప్పకనే చెప్పేసింది. అయితే జిల్లా సారథి జక్కంపూడి రాజా నేతృత్వం వహిస్తున్న రాజానగరం నియోజకవర్గంపై ఇప్పటి వరకూ స్పష్టత ఇవ్వలేదు. ఈ నియోజకవర్గంలో రాజా మినహా మరో అభ్యర్థి పేరు కూడా వినబడే అవకాశం లేదని కార్యకర్తలు చెబుతున్నారు. అయినప్పటికీ అధినేత ఎందుకు తాత్సార్యం చేస్తున్నారనే సందేహం కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీ కోసం కొనుగోలు చేసిన ఆవ భూముల్లో అవకతవకలు జరిగాయనేది ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి ఆరోపిస్తుంది. అయితే ఎప్పటికపుడు జక్కంపూడి రాజా ఆ ఆరోపణలను తిప్పికొడుతున్నారు. అయితే ఈ కారణంతోనే వైసిపి అధినేత తాత్సార్యం చేస్తున్నారా..? అనే సందేహాలు సైతం వ్యక్తమవుతున్నాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తాజా ఎన్నికల్లో టిడిపికే తమ మద్దతు అని క్లారిటీ ఇచ్చిన విషయం విధితమే. కేవలం రెండు నెలల్లోనే టిడిపి అధినేత పొత్తు ధర్మం పాటించలేదని ఘాటైన విమర్శలు చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు మండపేట, అరకు నియోజక వర్గాలను ప్రకటించడంతో తానూ రెండు నియోజక వర్గాలు ప్రకటిస్తున్నానని రాజోలు, రాజానగరం నియోజక వర్గాలలో జనసేన పోటీలో ఉంటుందని పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. టిడిపి అధినేత ప్రకటించిన రెండు



నియోజక వర్గాలలో అభ్యర్థుల పేర్లు సైతం ఖరారు చేశారు. జనసేనాని రెండు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఇప్పటికీ ఖరారు చేయలేదు. జనసేన జిల్లా సారథి ఆశిస్తున్న రాజమహేంద్రవరం రూరల్ ప్రకటించి కేడర్‌లో మరింత ఉత్సాహం నింపే ప్రయత్నమూ చేయలేదు. అయితే రాజానగరం నియోజక ఇన్ఛార్జిగా బాధ్యతలు నిర్వరిస్తున్న బత్తుల బలరామకృష్ణ శిబిరంలో సందడి నెలకొంది. ప్రచార కార్యక్రమాల జోరు పెంచారు. ఇటీవల రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కాతేరులో టిడిపి నిర్వహించిన రా కదలిరా సభలో తేదేపా అధినేత చంద్రబాబును కలిసి ఆశీస్సులు పొందారు. అయితే ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సహకరించబోమని స్పష్టం చేయటం భవిష్యత్తులో పొత్తు ధర్మం అమలవుతోందా..? లేదా అనే సందేహాలు కేడర్‌ను వెంటాడుతున్నాయి. మరోవైపు తేదేపా -జనసేన కూటమిలో అసంతృప్తులకు రాజమహేంద్రవరం రూరల్ నియోజక వర్గం వేదికగా మారింది. టిడిపి సీనియర్ నేత, ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి రూరల్ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం విదితమే. వరుసగా రెండుసార్లు ఈ నియోజక వర్గంనుంచే విజయ కేతనం ఎగువ వేశారు. మూడో సారీ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతుఆన్నరు. తొలుత పార్లమెంటు బరిలో నిలబడతారనే ప్రచారం జరిగిన విషయం విధితమే. అయితే తాను రూరల్ బరిలోనే ఉంటానని గోరంట్ల బుచ్చయ్య చౌదరి కుండబద్దలు కొట్టి మరీ స్పష్టం చేశారు. అదే జరిగితే మాజీ ఎంఎల్సి, జనసన జిల్లా సారధి కందుల దుర్గేష్ ఎక్కడ నుంచి పోటీ చేస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. టిడిపి, జనసేన పొత్తులో భాగంగా జనసేన అత్యధిక సీట్లు ఉభయ గోదావరి జిల్లాలనుంచే కోరుతున్నట్లు సమాచారం. అయితే జిల్లా సారథి కందుల దుర్గేష్ ఆశించిన నియోజక వర్గంపైనే క్లారిటీ లేకపోవటం కార్యకర్తలను ఆయోమయానికి గురి చేస్తోంది. సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను ఈ నియోజక వర్గ ఇన్ఛార్జిగా వైసిపి ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో వేణు ఈ నియోజకవర్గంపై కేంద్రీకరించి పని చేస్తున్నారు. జిల్లా సారథులకు వారి స్థానాలపై వీలైనంత త్వరగా స్పష్టత ఇవ్వకపోతే భారీ నష్టం తప్పదనే అభిప్రాయమూ కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది.

డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న మిడ్డేమీల్స్ కార్మికులు

సమస్యలు పరిష్కరించాలని...

మిడ్డేమీల్స్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమస్యలు పరిష్కరించాలని మిడ్డే మీల్స్ కార్మికులు డిఇఒ కార్యాలయం వద్ద సోమవారం ధర్నాకు దిగారు. ఈ ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సుందరబాబు, బి.రాజులోవ, ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిట్టా బేబి, ఎల్లారీశ్వరి మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 20 ఏళ్లుగా విద్యార్థులకు వేడివేడిగా రుచికరంగా మధ్యాహ్న భోజనాన్ని వండి పెడుతున్నామన్నారు. అటువంటి వారికి ఉద్యోగ భద్రత కల్పించడకపోవడం దారుణమన్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నా నేటికీ రూ.3వేలు మాత్రమే వేతనం ఇస్తున్నారన్నారు. బిల్లులు, వేతనాలు సకాలంలో చెల్లించట్లేదన్నారు. ఫలితంగా వడ్డీవ్యాపారుల వద్ద అప్పులు చేసి పథకాన్ని నడుపుతున్నామన్నారు. కేరళ ప్రభుత్వం రోజుకు రూ.600 వేతనం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో కుడా మధ్యాహ్న భోజన కార్మికులకు కేరళ మాదిరిగా వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరికొన్ని రాష్ట్రాల్లో గ్రాడ్యూటీ, పెన్షన్లు, యూనిఫామ్, గుర్తింపు కార్డులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. పౌష్టికాహారాన్ని అందించాలంటే కనీసం విద్యార్థికి రూ.20 రూపాయలు మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. ఎప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారనే ఆశతో ఉద్యోగాలు చేస్తున్నామని తెలిపారు. రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయని, కొంత మందిని అన్యాయంగా తొలగింపులు చేస్తున్నారన్నారు. తనిఖీలు అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. నాణ్యతలేవు అనే పేరుతో రికార్డుల్లో రాస్తున్నారన్నారు. సరుకులు నాణ్యమైనవి ఇవ్వకుండా తప్పును కార్మికులపై నెట్టివేయడం సరికాదన్నారు. ఈ ధర్నాకు ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.అన్నామణి, జిల్లా కోశాధికారి ఎం.వెంకటలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రాజా, సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్ మద్దతు తెలపారు. ఈ ధర్నాలో ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కోశాధికారి రాజకుమారి, జిల్లా కమిటీ సభ్యులు టి.కుమారి, పి.అమ్మాజీ, ఎం.రత్నం, వి.ధనలక్ష్మి, మాణిక్యం, మస్తానీ, ఎం.నాగసుబ్బలక్ష్మి, కాళ్ల సత్యవతి,నాగమణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ కోసం నిరసన దీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలంటూ ఇపిఎఫ్ఒ-95 పెన్షనర్స్ స్థానిక మోరంపూడి జంక్షన్ దగ్గర ఉన్న పిఎఫ్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. ఈ నిరసన దీక్షలను ఉదేశించి అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్. మోహనరావు మాట్లాడారు. కనీసం పింఛను రూ.9వేలు ఇవ్వాలన్నారు..ార్య, భర్తలకి వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సినియర్ సిటిజన్స్‌కు రైల్వేలో రాయితీ కల్పించాలని, హైయ్యర్ పెంక్షన్ అమలు చేయాలన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరిగే 5 రోజులు దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. నేటి దీక్షలో ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారని తెలిపారు. ఈ దీక్షలకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి, కెఎస్.వి.రామచంద్రరావు హాజరై మద్దతు తెలిపారు. ఈ దీక్షల్లో మంగరాజు, సుధాకర్, కెవి.రావు, దేవర, సుబ్బారావు, ప్రకాష్ రావు, రాజు, నాగేశ్వరావు, నారాయణ, ఇంద్రవేణి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు మూర్తి

కళలతోనే సమాజ వికాసం

ప్రజాశక్తి - రాజానగరం

కళలతోనే సమాజ వికాసం సాధ్యమని వైసిపి కేంద్ర కమిటీ సభ్యులు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం ఎన్‌టిఆర్ కన్వెన్షన్ హాల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విద్యార్థుల ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రెండు రోజులు జాతీయ స్థాయి ఆదివాసీల సాంస్కతిక మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మల్లిభాస్కర్ అధ్యక్షత ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా విజయలక్ష్మి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గిరిజన సంస్కతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. టిఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు కె.అక్కులప్పనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు చంద్రప్ప, రాష్ట్ర కార్యదర్శి విష్ణునాయక్ మాట్లాడుతూ నేటికీ గిరిజనులు అభివృద్ధికి దూరంగా ఉన్నారన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రిజిస్ట్రార్ సుధాకర్ మాట్లాడుతూ సంస్కతి సంప్రదాయాలకు గిరిజన నాగరికత అద్దం పడుతుందన్నారు విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ విజయనిర్మల మాట్లాడుతూ విద్య తోనే పేదరికంపై విజయం సాధించొచ్చన్నారు. ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పల్లాల రాజ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి చెంద్రప్పు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర్ నరేష్, వివిద జిల్లాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

త్వరలో నిర్వహించనున్న ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ తప్పక సహకరించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. ఎన్నికల విధి నిర్వహణ విషయంలో ఎటువంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ కోసం ప్రిసైడింగ్ అధికారి, సహయ ప్రిసైడింగ్ అధికారి , పోలింగ్ అధికారి వారి హోదా, జీతం ఆధారంగా నియమిస్తామన్నారు. ప్రతి ఒక్క డిడిఒ తప్పకుండా వారి పరిధిలో ఆయా కేడర్‌లో పనిచేసే వారి వివరాలూ పిపి ఎంఎస్ సాఫ్ట్‌వేర్‌లో క్రోడీకరించి, ధృవీకరించాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారికి ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని సెక్షన్ 26 కింద విశేష అధికారాలు ఉన్నాయన్నారు. ఉదేశ్య పూర్వకంగా తెలిసో తెలియకో సిబ్బంది డేటా నమోదు చేయని ఎడల సంబంధిత డిడిఒనే వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క అధికారి అందించిన సమాచారం ర్యాండమైజేషన్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తారన్నారు. ఈ విధానంలో ఉద్యోగుల డేటా (డిడిఒ వారీగా) పోలింగ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పిపిఎంఎస్)లో అప్‌డేట్ చేసి ర్యాండమైజేషన్ పద్ధతిలో ఎన్నికల విధుల కేటాయింపు జరుపుతామన్నారు. మహిళ ఉద్యోగులకు వారు పనిచేసే ప్రాంతానికి అనుగుణంగా కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో సుమారు 10 వేల మంది డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. ఆ మేరకు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఉద్యోగి డేటాతో పాటు తప్పకుండా ఓటరు గుర్తింపు కార్డు వివరాలు కూడా నమోదు చేయాలన్నారు. కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి 15 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మంగళవారం నుంచి డేటా ఎంట్రీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ట్రెజరీ శాఖ సిఎఫ్ఎంఎస్ డేటాకి అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వర్తించే వారిని గుర్తించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమములో జెసి ఎన్.తేజ్‌భరత్, డిఆర్ఒ జి.నరసింహులు, కెఆర్ఆర్‌సి-ఎస్‌డిటి కృష్ణనాయక్, సిపిఒ ఎల్.అప్పలకొండ, మాస్టర్ ట్రైనర్ సుబ్బారావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కడియం

ఏ రాజకీయ పార్టీ అయితే వచ్చే ఎన్నికల్లో ఉద్యోగుల ఒపిఎస్‌కు మద్దతిస్తుందో దానికే ఓటేస్తామని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఇవివిఎస్ఆర్.ప్రసాద్ పేర్కొన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఒపిసి పోస్టర్‌ను యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే చాలా రాష్ట్రాలు ఒపిఎస్ వైపు మళ్లుతున్నాయన్నారు. ఒపిఎస్ నినాదం వచ్చే ఎన్నికల్లో జాతీయ స్థాయి నినాదం కాబోతుందన్నారు. యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్బాయి, వేదుల శాస్త్రి, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ అనిత, నాయకులు లక్ష్మణకుమార్, వనజ, భద్రరావు, హనుమంతరావు, నాగేశ్వరరావు, బ్యూలారత్నం పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల అడ్డగింతపై దళితుల ధర్నా

ప్రజాశక్తి - సీతానగరం

దళిత వాడలో డ్రెయినేజీ నిర్మాణాన్ని జడ్‌పిటిసి భర్త చల్లమళ్ల సుజీరాజు అడ్డుకోవడంపై దళితులు ధర్నాకు దిగారు. సోమవారం సీతానగరం ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత నెల 20న రామచంద్రపురం దళిత కాలనీలో డ్రెయినేజీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెప్పి జడ్‌పిటిసి భర్త చల్లమల్ల సుజీరాజు సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో కలిసి వీధుల్లో పర్యటించి, పనులు అంచనాలు తయారు చేశారన్నారు. అయితే ఇక్కడ డ్రెయినేజీని నిర్మించకుండా వేరే ప్రాంతానికి తరలించారన్నారు. దీనిపై సుజీరాజును ప్రశ్నిస్తే దూషించమే కాకుండా దిక్కున్నచోట చెప్పుకోమని అన్నారని తెలిపారు. వెంటనే డ్రెయినేజీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లి శశికళ, బ్రహ్మాజీ, వెంకట రామారావు, ధనలక్ష్మి, రమణ, లక్ష్మీ, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందిస్తున్న దళితులు

ఏకలవ్యుని విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి - సీతానగరం

కాటవరంలో ఏర్పాటు చేసిన ఏకలవ్యుని విగ్రహాన్ని వైసిపి జిల్లా యువజన నాయకుడు జక్కంపూడి గణేష్ సోమవారం ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ఎరుకుల సంఘం నాయకులు మాట్లాడుతూ విగ్రహదాత, వైసిపి మండల కో-కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీహరిబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ అభివద్ధి పథంలో నడిపించేందుకు ఎంఎల్ఎ జక్కంపూడి రాజా చొరవతో మండలంలో కషి చేస్తున్నామన్నారు. ఎరుకుల దిబ్బగా పిలవబడే ఈ ప్రాంతాన్ని వారి గౌరవం పెంచేలా ఏకలవ్యుని కాలనీగా నామకరణం చేసేందుకు పంచాయతీలో తీర్మానం చేస్తామని హామీ ఇచ్చారు. గణేష్ మాట్లాడుతూ ఎరుకుల సంఘానికి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రాల జోత్స్న, వైసిపి మండల కన్వీనర్ గంటా శ్రీనివాస్, వైస్ ఎంపిపి సత్యం మదన్‌మోహన్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పెదపాటి డాక్టర్ బాబు, ఎంపిటిసి సభ్యులు తాడేపల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పలువురు అధికారులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - యంత్రాంగం

సాధారణ బదీల్లో భాగంగా పలువురు అధికారులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వారికి సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. పలువరు జిల్లాకు చెందిన అధికారులు ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లారు.

చాగల్లు ఎంపిడిఒగా బుజ్జి

చాగల్లు ఎంపిడిఒగా నాతి బుజ్జి సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇప్పటివరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో ఎంపిడిఒగా బాధ్యతలను నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె చాగల్లుకు బదిలీ అయ్యారు. ఇప్పటి వరకూ ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా పనిచేస్తున్న పి.నిర్మలాకుమారి నుంచి ఆమె బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒను కార్యాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

తహశీల్దార్‌గా సావిత్రి

చాగల్లు మండల తహశీల్దార్‌గా ఎం.సావిత్రి సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంఓ ఎఒగా బాధ్యతలు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె చాగల్లుకు తహశీల్దార్‌గా వచ్చారు. ఇప్పటివరకు తహశీల్దార్‌గా బాధ్యతలను నిర్వహించిన కె.రాజ్యలక్ష్మి ఏలూరు జిల్లా కోయిలగూడెం మండలానికి బదిలీ ఆయ్యారు. బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ సావిత్రిని విఆర్ఒలు, సచివాయం సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు

తాళ్లపూడి తహశీల్దార్‌గా శ్రీనివాసరావు

తాళ్లపూడి మండల తహశీల్దార్‌గా సిహెచ్.శ్రీనివాసరావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా వై.రామవరం మండల తహశీల్దార్‌గా పనిచేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా తాళ్లపూడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు, రీ సర్వే డిపి భారతి, ఆర్ఐ కిషోర్ తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ఉండ్రాజవరం తహశీల్దార్‌గా నవీన్‌కుమార్

ఉండ్రాజవరం మండల తహశీల్దార్‌గా కె.నవీన్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయన కృష్ణా జిల్లా మోపిదేవి మండలం నుంచి ఉండ్రాజవరానికి వచ్చారు. కార్యాలయం సిబ్బంది, తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు.

దేవరపల్లి తహశీల్దార్‌గా వైవిఎస్.ఆచారి

దేవరపల్లి మండల తహశీల్దార్‌గా వైవిఎస్.ఆచారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్ కృష్ణకుమార్, ఆర్ఐ వేంకటేశ, జూనియర్ అసిస్టెంట్ బి.మణికంఠ, విఆర్ఒలు, సర్వేయర్లు, సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

కడియం ఎంపిడిఒగా రాజ్‌మనోజ్

కడియం ఎంపిడిఒగా జి.రాజ్‌మనోజ్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయనను ఎంఇఒలు వి.లజపతిరాయ్, వై.నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు కె.జయరాజు, ఎంఆర్‌సిలు ఎస్‌కె.కిషన్, రావుల రమణమూర్తి, రమణ, వెంకటేష్, శ్రీనివాసు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పెరవలి ఎంపిడిఒగా హిమమహేశ్వరి

పెరవలి మండలం ఎంపిడిఒగా కె.హిమమహేశ్వరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆమె అనపర్తి ఎంపిడిఒగా పనిచేశారు. ఆమెకు సూపరింటెండెంట్ సింగంశెట్టి రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వేణుగోపాలరావు, అరిగెల వేణుగోపాలరావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

పెరవలి ఎస్ఐగా జిఎస్.మూర్తి

పెరవలి మండల ఎస్ఐగా ఎజిఎస్.మూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో పనిచేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా పెరవలి వచ్చారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఎఎస్ఐ ప్రసాదరావు, రైటర్ బుద్వేశ్వరరావు, కానిస్టేబుల్స్ సాంబ హనుమంతు సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు

డిపిగా రాంబాబు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్



తూర్పు గోదావరి జిల్లా పంచాయతీ అధికారిగా డి.రాంబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకూ ఇన్‌ఛార్జి డిపిఒగా జెవి.సత్యనారాయణ వ్యవహరించారు. ఆయన నుంచి రాంబాబు బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం 14వ వార్డు సభ్యుడు పోసిన శబరిలింగేశ్వర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో డ్రెయినేజీ నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, మాజీ ఛైర్మన్ గాజింగం సత్తిబాబు, జడ్‌పిటిసి మాజీ సభ్యులు పాలూరి బోసిబాబు, ఎస్‌సి సెల్ రాష్ట్ర సెక్రెటరీ గునిపే భరత్ కొబ్బరికాయలను కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు ప్రసాద్ మాట్లాడారు. సర్పంచ్ కొమరం శ్రావణి పంచాయతీ నిధులు కేటాయించడంతో ఈ పనులను ప్రారంభించామన్నారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ పంచాయతీ నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టించడంతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాజీ సభ్యులు పులపర్తి బుజ్జి, బిసి సెల్ మండల అధ్యక్షులు రాయవరపు శీను తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం

ప్రజాశక్తి – చాగల్లు

ఆపదలో ఉన్నవారిని ఎప్పుడూ ఆదుకుంటామని మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు తెలిపారు. సోమవారం బ్రాహ్మణగూడెంలో ఇటీవల కుటుంబం యజమాని కోల్పోయిన నిరుపేద కుటుంబానికి స్థానిక నాయకుల ద్వారా రూ.5వేల ఆర్థిక సాయాన్ని ధనరాజు అందజేశారు. ఈ కుటుంబంలో ఉన్న ఇద్దరు చిన్నారులకు, గ్రామంలో మరో ఇద్దరికి ప్రతి నెల ఆర్థిక సాయం అందించేందుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రాజేశ్వరరావు, సిర్రా వంశీ, రాపాక కేశవ్, బర్రె శేఖర్, సిర్రా రాజేష్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో వాసు

యువత క్రీడల్లో రాణించాలి

ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

యువత క్రీడల్లో రాణించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యువతను క్రీడల్లో ఉత్సాహ పరిచేందుకు స్థానిక 49వ డివిజన్‌కు చెందిన యువకులకు ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరఫున క్రికెట్ మ్యాచ్‌లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. క్రీడల్లో రాణిస్తే యువతకు భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని, ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తూ క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రవి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవీవరప్రసాద్, నగర అధ్యక్షులు ఉప్పులూరి లోకేష్, టిడిపి నాయకులు నేమాలి శ్రీనివాస్, దుత్తర్తి గంగాధర్, దేగల మరియమ్మ, దాస్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలి అంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ఆ పార్టీ నగర అధ్యక్షుడు, పిసిసి సభ్యుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాలేపల్లి మురళీధర్ పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీల వల్ల రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాదని, ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలని సూచించారు. కృష్ణనగర్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో బాలేపల్లితో పాటు పిసిసి ప్రధాన కార్యదర్శులు ఆకుల భాగ్యసూర్యలక్ష్మి, మువ్వ మాధవ్ మాట్లాడారు. ప్రత్యేక హోదా సాధనకు పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిలారెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఈనెల 2న జరిగిన ధర్నా విజయవంతమైందన్నారు. రాష్ట్రం నుంచి పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారని తెలిపారు. 25 ఎంపీలు ఇవ్వండి ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్, బడేళ్ల పాటు కేంద్రంలోని బిజెపితో అంటకాగిన టిడిపి ప్రత్యేక హోదా, విభజన హామీలను పక్కన పెట్టారని తీవ్రంగా విమర్శించారు. బిజెపి అండతో బాబు, జగన్, పవన్ అని విమర్శించారు. వైఎస్ఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు చింతా వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు చామర్తి లీలావతి, బత్తిన చంద్రరావు, ఐ.విజయలక్ష్మి, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

వెలివేత ఘటనలో కులపెద్దలకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి – సీతానగరం

కులకట్టుబాట్లతో కుటుంబాన్ని వెలివేసిన ఘటనలో సీతానగరం ఎస్ఐ రామకృష్ణ, విఆర్‌ఒ, సిబ్బందితో కలిసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. చినకొండేపూడి గ్రామంలో వడ్డీలపేటలో కుల పెద్దలను పిలిపించి మాట్లాడారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. సుబ్బమ్మ కుటుంబాన్ని వెలివేయడంపై పెద్దలను హెచ్చరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కుల పెద్దలను హెచ్చరించారు. బాధితులు సంతృప్తి చెందడంతో ఎస్ఐ రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబు ఉచ్చులో పవన్‌కళ్యాణ్ : ఎంపీ భరత్

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

చంద్రబాబు ఉచ్చులో పవన్‌కళ్యాణ్ పడ్డారని, జనసైనికులు మేల్కొనాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్ సూచించారు. సోమవారం ఎంపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబుకు వెన్నుపోటు పొడవడం వెన్నతో పెట్టిన విద్య అన్నారు. అధికారంలో ఉన్న పార్టీలోకి తమ మనుషులను పంపి రాజకీయాలు చేయడం చంద్రబాబుకు అలవాటేనని అన్నారు. కేంద్రంలోని బిజెపిలోకి టిడిపి ఎంపీలను వెళ్లడం చంద్రబాబు డైరెక్షనే అన్నారు. ప్రస్తుతం 2024 ఎన్నికలకు టిడిపి, జనసేన పొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటు విషయంలో బాబు ట్రాప్‌లో కచ్చితంగా పవన్ పడతారని జోస్యం చెప్పారు. టిక్కెట్టు కోసం టిడిపి వారినే జనసేనలోకి పంపి...గెలిచిన తరువాత టిడిపిలోకి రప్పించుకోవడం పుణ్యకాలం ముగిసిపోతుందన్నారు. 'కోవర్టు ఆపరేషన్' స్టార్ట్ అయిందని ఎద్దేవా చేశారు. బాబూ మోహన్ని జనసేని పవన్ గ్రహించేసరికి జిమ్మిక్కులను మూడు దశాబ్దాలకు పైగా ఈ రాష్ట్ర ప్రజలు చూసి చూసి విసుగెత్తిపోయారన్నారు. ఇక చంద్రబాబును ఎట్టి పరిస్థితుల్లోనూ విశ్వసించే పరిస్థితుల్లో జనం లేరన్నారు. సీట్ల సర్దుబాటు తదనంతర రాజకీయ పరిణామాలను ఇప్పటికైనా జనసేనాని గ్రహించి మేల్కొంటే మంచిదని హితవు పలికారు. చంద్రబాబు, పవన్ అజెండా జగన్ ను అధికారంలో నుంచి దింపడమే తప్పిస్తే ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం మాత్రం కాదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజలకు జగనన్న పాలనపై పూర్తి సంతృప్తి ఉందని...మరోసారి సిఎంగా గెలిపించడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

అభివృద్ధి ముసుగులో ఎంపీ భరత్ వ్యాపారం

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

కాసులకు కక్కుర్తిపడి... కమీషన్లకు అలవాటు పడిన రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్‌రామ్ అభివృద్ధి ముసుగులో వ్యాపారం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆరోపించారు. జెఎన్ రోడ్డు వెంకటేశ్వర నగర్‌లోని వాకర్స్ పార్క్ వద్ద ఆయన మీడియాతో సోమవారం మాట్లాడారు. సుబ్రహ్మణ్యం మైదానానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది... దాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సి అవసరం లేదన్నారు. చారిత్రాత్మక సభలు, సమావేశాలకు అది నిలయమన్నారు. అంటువంటి ప్రాధాన్యత కలిగిన మైదానంలో బ్లేడ్ బ్యాచ్ ఉంటుందన్నారు. ఆ ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తున్నాని ఎంపీ భరత్ రామ్ అన్నారన్నారు. దీని బట్టి చూస్తే అతని అసమర్థతను ఆయనే ఒప్పుకున్నట్టు అయ్యిందన్నారు. సుబ్రహ్మణ్య మైదానంలో రూ.5 కోట్లతో అభివృద్ధి చేసి ట్రేడ్ ఫేర్ ఏర్పాటు చేయడం ఎంత వరకూ సమంజసమని ప్రశ్నించారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో కూడా స్టేడియం నిర్మాణం చేస్తామంటే అఖిల పక్షం నేతలు, విద్యార్థులు ఉద్యమిస్తే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారని గుర్తు చేశారు. తన వ్యాపారాన్ని పెంచుకునేందుకు ప్రతి సమావేశం, సభ తన మార్గాని ఎస్టేట్‌లోనే పెట్టుకునే విధంగా భవిష్యత్తు వ్యాపారం కోసం నగరంలో ఉన్న అన్ని ఖాళీ స్థలాల్లో అభివద్ధి పేరుతో ఎంపీ మార్గాని భరత్ రామ్ ఇలా నిర్మాణాలు చేస్తున్నార్నఅన్నారు. మార్గాని ఎస్టేట్ వైపే అందరూ చూసేలా తెలివైన వ్యాపారానికి మార్గాని తెరలేపారన్నారు. ఈ విషయాలన్నీ నగర ప్రజలు గమనించాలని కోరారు.

రాజమహేంద్రవారికి టిడిపి చేసిందేమీ లేదు

పుష్కరాల పేరుతో రూ.2 వేల కోట్లు స్వాహా

ఎంపీ మార్గాని భరత్‌రామ్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

టిడిపి హయాంలో రాజమహేంద్రవరానికి చేసిందేమీ లేదని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. పదిహేనేళ్లు పాలించిన టిడిపి పాలకులు నగరాన్ని పద్దె పల్లెటూరుగా మార్చారన్నారు. ఎంపీ కార్యాలయంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. 2015లో పుష్కరాలకు అప్పటి టిడిపి ప్రభుత్వం రూ.2 వేల కోట్లు నగరాభివద్ధికి మంజూరు చేసినట్టు సాక్షాత్తూ చంద్రబాబే చెప్పారని, మరి ఆ నిధులతో ఏం అభివృద్ధి చేశారంటే ఒక్క టిడిపి నాయకుడుకూడా నోరు విప్పరని విమర్శించారు. తాను ఎంపీగా నగరాన్ని అభివద్ధి చేస్తుంటే..నిధులు దుర్వినియోగం చేస్తున్నానని లబోదిబోమనడం విడ్డూరంగా ఉందన్నారు. రూ.400కోట్లతో నగర రూపు రేఖలు మార్చామన్నారు. హ్యాపీ స్ట్రీట్, ఈట్ స్ట్రీట్, ఏకేసీ పార్కు, సుబ్రహ్మణ్యం మైదానం.. ఇలా ఏది చూసుకున్నా అద్భుతంగా తీర్చిదిద్దన్నారు. సిటీ నడిబొడ్డున ఉన్న గాంధీ పార్కును సుందరీకరణ చేశామని..ఈ నెల 15న ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. గ్లో గార్డెన్ రాబోతోందని, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో స్విమ్మింగ్ పూల్ నిర్మించామని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయన్నారు. దీన్ని మార్చి రెండవ వారంలో ప్రారంభించే అవకాశం ఉందన్నారు. చారిత్రక నగరం ఆనవాళు చెక్కు చెదరకుండా..నగరానికి గత శోభ తీసుకొచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేశామని ఎంపీ భరత్ తెలిపారు.

అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్పందనలో వచ్చిన అర్జీలను వేగవవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందనలో కలెక్టర్ మాధవీలత, జెసి ఎన్.తేజ్‌భరత్, డిఆర్‌ఒ జి.నరసింహులు జిల్లా అధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి 174 అర్జీలను స్వీకరించామని ఇందులో ఆన్ లైన్‌లో 151, ఆఫ్ లైన్ ద్వారా 23 ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. స్పందనలో వచ్చే అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలో గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

రాపాక కుటుంబానికి జవహర్ పరామర్శ

ప్రజాశక్తి – తాళ్లపూడి

పుత్ర వియోగంతో బాధపడుతున్న మలకపల్లి సర్పంచ్ రాపాక రాజేశ్వరి కుటుంబాన్ని మాజీ మంత్రి జవహర్ సోమవారం పరామర్శించారు. రాజేశ్వరి కుమారుడు టిడిపి జిల్లా శాఖ ఉపాధ్యక్షులు బాలగంగాధర్‌తిలక్ ఇటీవల ఆకస్మిక మరణం పొందారు. ఈ సందర్భంగా తిలక్ చిత్రం పటం జవహర్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ తిలక్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు మద్దిపాటి ప్రకాశం, మద్దిపాటి రామారావు, టి.గోపి, సిహెచ్.వెంకట్రావు, జి.జగన్, కె.నరసయ్య, జి.జాన్ తదితరులున్నారు.

టిడిపిలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం

ప్రజాశక్తి-గోకవరం

పార్టీలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. తంటికొండలో సోమవారం 50 మంది టిడిపిలో చేరారు. వారికి నవీన్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడారు. నెహ్రూ సమర్థమైన నాయకత్వం కలిగిన నాయకుడన్నారు. నెహ్రూతోనే జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీలోకి ఎవరొచ్చినా వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

వెహికల్స్ షెడ్డు ప్రారంభం

ప్రజాశక్తి – చాగల్లు

పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన వెహికల్స్ షెడ్డును సోమవారం ప్రారంభించారు. ఊనగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన1982-87 సంవత్సరం విద్యార్థులు సహకారంతో ఉపాధ్యాయుల వాహనాల కోసం నిర్మించిన షెడ్‌ను గ్రామ పెద్ద నల్లూరి ధర్మరాజు, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నందిగం శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతులు కల్పనలో పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎన్‌వి.రమణ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

లెప్రసీపై అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి-కడియం

గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి నివారణా పక్షోత్సవాలు మండలంలోని మాధవరాయుడుపాలెం శివారు చైతన్యనగర్‌లో జరిగాయి. ఇమ్మనుయెల్ లెప్రసీ కాలనీలో యాంటీ లెప్రసీ కార్యక్రమాన్ని జిల్లా క్షయ, లెప్రసీ నివారణా అధికారి డాక్టర్ ఎన్.వసుంధర పర్యవేక్షణలో, కడియం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మౌర్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. తొలుత గాంధీకి నివాళులర్పించారు. 18 మంది కుష్టు బాధితులకు దుప్పట్లు, టవల్స, మెడికల్ కిట్లు, భోజనం ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ టీమ్ డిపిఎంఒ జోగేశ్వరరావు, స్థానిక ఆరోగ్య విస్తరణాధికారులు ఎంబివి.రామకృష్ణ, ఎండి.అలీ బేగ్, సిబ్బంది మణి దీప్తి, రాము, మూర్తి తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సర్క్యూట్‌తో రెండు తాటాకిళ్లు దగ్ధం

ప్రజాశక్తి – సీతానగరం

నల్లగొండ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దళితులకు చెందిన రెండు పాకలు దగ్ధమయ్యాయి. బందిల చిట్టియ్య తాటాకింట్లో షార్ట్ సర్క్యూట్ సంబవించింది. పక్కనే ఉన్న బందిల అప్పన్న ఇంటికి కూడా అగ్నికీలలు వ్యాపించాయి. అప్పన్న కుటుంబం కూలిపనుల నిమిత్తం గుంటూరు జిల్లాకు వలస వెళ్లారు. ఈ ప్రమాదంలో ప్రభుత్వ పథకాల ధృవపత్రాలతో పాటూ, అన్ని వస్తువులు కాలి బూడిదయ్యాయి. రూ.3లక్షల నష్టం వాటిల్లిందని అంచనా.

గోతులైనా పూడ్చండి మహాప్రభో...

ప్రజాశక్తి-మండపేట

నిత్యం రద్దీగా ఉండే మండపేట నుంచి ఏడిద వెళ్లే రోడ్డు అభివృద్ధి మాట ఎలా ఉన్నా కనీసం గోతులైన పూడ్చాలని వాహనదారులు స్థానిక ప్రజలు, ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. ఈ రోడ్డు పెద్ద పెద్ద గోతులతో ప్రమాదాలకు నిలయంగా మరిందని గోతులను తప్పించే ప్రయత్నంలో ప్రమాదాలకు గురవుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడిద గ్రామం నుండి బైపాస్ రోడ్డు వరకు ఇటీవల కాలంలో మరమ్మతులు చేపట్టినప్పటికీ ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పాడైపోయిందని ప్రజలు అంటున్నారు. స్థానిక బైపాస్ రోడ్డు నుంచి మండపేట కలువపువ్వు సెంటర్ జంక్షన్ వరకు రోడ్డు మరింత అధ్వానంగా మారిందనిఅంటున్నారు. రోడ్డు అభివద్ధి మాట ఎలా ఉన్నా కనీసం గోతులైన పూడ్చి ప్రాణాలను కాపాడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు అంతా దుమ్ముమయంగా మారుతుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అంటున్నారు.

గోతులమయంగా ఉన్న ఏడిద రోడ్డు

మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఖండన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం అమలాపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని శవంతో పోల్చిన పెద్దిరెడ్డి రాజకీయ జీవితం ఎక్కడ ప్రారంభమైందో గుర్తుంచుకుని మాట్లాడటం మంచిదన్నారు. తనకు రాజకీయ భిక్ష పెట్టిన తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పిసిసి ఛీఫ్ వైఎస్.షర్మిళపై ఏ విధమైన వ్యాఖ్యలు చేసినా చూస్తూ ఊరుకోబోమని తీవ్రంగా హెచ్చరించారు. సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి, కెవిపి రామచంద్రరావు, గిడుగు రుద్రరాజును విమర్శించే అర్హత మంత్రి పెద్దిరెడ్డికి లేదన్నారు. పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మట్టా వెంకట శివ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, పిసిసి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఇస్మాయిల్ ఆరిఫ్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుడిపూడి శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు వడ్డి నాగేశ్వరరావు, సంసాని రామకృష్ణ, రౌతు ఈశ్వరరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నిత్యాన్నదాన భవనం ప్రారంభం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మురమళ్ల గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న వీరేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిత్యాన్నదాన భవనాన్ని సోమవారం ఎంఎల్‌ఎ సతీష్ కుమార్ ప్రారంభించారు. 2009లో సూర్యబలిజ కాశీ వంశీయుల దాతత్వంతో అందించిన స్థలంలో సూర్య బలిజ నిత్యాన్నదానం భవనాన్ని రూ.55 లక్షల నిధులతో, రూ.4 లక్షల నిధులతో గోకులం షెడ్ నిర్మించారు. నలుగురు రూ.9 లక్షలతో స్టెయిన్‌లెస్ స్టీల్ టేబుల్స్‌ను అందించారు. మాచిరాజు పావని లక్ష్మీకాంతం జ్ఞాపకార్థం ఖమ్మం జిల్లాకు చెందిన కొల్లి రాజేష్, రూ.3 లక్షలు, అనాతవరానికి చెందిన నూకల సూర్యనారాయణ రూ.4 లక్షలు, అన్న ప్రసాదం స్టీమ్‌ను, వంట గదుల నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. కాశి వారి కుటుంబసభ్యులను ఎంఎల్‌ఎ సతీష్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మి నారాయణ ఆధ్వర్యాన ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యుడు ముదునూరి సతీష్ రాజు, స్థానిక సర్పంచ్ కాశే రాజబాబు, దేవస్థానం చైర్మన్ పెన్మత్స వాసురాజు, వైసిపి మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకటపతి రాజు, మాజీ ఎంఎల్‌ఎ దాట్ల బుచ్చిబాబు, గంగాబాబు, మోర్త చిన్న, దేవాదాయ సహాయ కమిషనర్ ప్రసాద్, అర్చకులు నాగాభట్ల రవి, యనమండ్ర సుబ్బారావు శర్మ పాల్గొన్నారు.

భవనాన్ని పారంభిస్తున్న ఎంఎల్ఎ సతీష్ కుమార్

'చిలుకూరి'కి తెలుగు భాషా సేవా రత్న పురస్కారం

ప్రజాశక్తి- కడియం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాష సంఘం ఆధ్వర్యంలో కడియానికి చెందిన రచయిత చిలుకూరి శ్రీనివాసరావు సోమవారం తెలుగు భాషా సేవా రత్న పురస్కారం అందుకున్నారు. అధికార భాషా సంఘం, నాగార్జున విశ్వవిద్యాలయం, ప్రవాసాంధ్ర తెలుగు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పత్రికా రంగంలో విశేష సేవలు అందిస్తున్న పలువురు ప్రముఖులకి తెలుగు భాష సేవ రత్న పురస్కారాలను అందించారు. గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వీటిని ప్రదానం చేశారు. వివిధ దినపత్రికల్లో శ్రీనివాసరావు రాస్తున్న వ్యాసాలకుగాను ఈ అవార్డును అందుకున్నారు. అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, ప్రెస్ అకాడమీ పూర్వపు అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాసరావు, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, సినీ దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విసి డాక్టర్ రాజశేఖర్ చేతుల మీదుగా చిలుకూరి పురస్కారాన్ని అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న చిలుకూరి శ్రీనివాసరావు

MUNICIPAL CORPORATION RAJAMAHENDRAVARAM

ENGINEERING SECTION

e-Procurement Tender Notice

NIT No: 518 to 523 and 525 to 548 and 550 to 566, 569, 399/MCR/General/2023-24 and 568/MCR/GGMP/2023-24

Dt. 01-02-2024

Online tenders are invited from the eligible contractors on e-procurement for 55 works for with an Estimated Contract Value of Rs. 3,89,51,379/-

1. Tenders can be down loaded. The tender schedules for the above works will be available from 01-02-2024 at 11.30 P.M on wards.

2. Last date of time of receipt of tenders details can be seen at 'e'-procurement website www.apeprocurement.gov.in & https://tender.apeprocurement.gov.in

Sd/- **K.DINESH KUMAR,** IAS
Commissioner
Municipal Corporation, Rajamahendravaram

యానాం వార్తలు

చర్చల్లో పాల్గొన్న సిఐటియు దుర్గాప్రసాద్, కార్మికులు, రైస్ మిల్స్ యాజమాన్యం

రైస్ మిల్లు కార్మికుల చర్చలు సఫలం

ప్రజాశక్తి – యానాం

రైస్ మిల్ కార్మికుల నూతన వేతన ఒప్పందానికి సంబంధించి సోమవారం లేబర్ కార్యాలయంలో నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. మూడవసారి చర్చల్లో కార్మికుల తరపున సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్, రైస్ మిల్స్ తరపున కంచర్ల చిన్నబ్బాయి, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను ఒప్పుకున్నందుకు రైస్ మిల్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. లేబర్ ఇన్స్పెక్టర్ దయానిధి ఆధ్వర్యంలో చర్చలు సఫలమయ్యాయి అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు కతజ్ఞతలు తెలిపారు. గతంతో పోలిస్తే టన్నుకి రూ.ఐదు పెంచారని మొత్తం బిల్ మీద 15 శాతం పెరిగిందన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో గతంలో రుంగ్ట కార్మికుల తరపున పోరాడి విజయం సాధించామని, ఇప్పుడు రైస్ మిల్ కార్మికుల తరపున పోరాడి మరోసారి విజయం సాధించామన్నారు. కార్మికుల సమస్యలపై సిఐటియు పోరాడుతుందన్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్ కార్మికులు సిఐటియుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సలాది నాగబాబు, దాసరి రాజు, సబ్బతి రాంబాబు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, యాళ్ల సత్తిబాబు, తిరుకోటి శ్రీను పాల్గొన్నారు.

7న విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి – యానాం

ఎపి ట్రాన్స్‌కో, కాకినాడ శాఖ ఆధ్వర్యంలో అదనపు హైటెన్షన్ వైర్ల మరమ్మతుల కారణంగా ఈ నెల 7వ తేదీ బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు యానాం నియోజవర్గంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇ లంక కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

'వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరలేదు'

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద గ్రామం నుంచి వైసిపి కార్యకర్తలు ఎవరు టిడిపిలో చేరలేదని వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరావు అన్నారు. సోమవారం ఏడిద గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి గ్రామ అధ్యక్షుడు రాష్ట్ర కార్యదర్శి పలివెల సుధాకర్, బేత వెంకటేశ్వరరావుతో కలిసి వారు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రజాదరణ పొందిన పార్టీ వైసిపి అన్నారు. రానున్న ఎన్నికల్లో 175 సీట్లు సాధించి విజయభేరి ముగిస్తుందని చెప్పారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్‌ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం.
- డోర్ నెం.6-7-21/8, ఫస్ట్‌ఫ్లోర్, సాయికాంప్లెక్స్, వివేక జూ॥ కాలేజి ఎదురు, బాలాజీరోడ్డు, తుని - 533401. ఫోన్: 9121068612

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24-02-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1736.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వేంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.

AMALAPURAM AREA CELL NO-80088 12798

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు Principal Senior Civil Judge వారి కోర్టులో

EP No. : 64 / 2019

OS No. : 288 / 2011

DHR : ఉదయగిరి రవి కుమార్, తండ్రి : పద్మనాభం, వయస్సు : 45 సం.లు, పు॥, హిందూ, బిజినెస్, నివాసం : డి.నెం.3-11-10, నిడదవోలు టౌన్ & మండలం, ప.గో. జిల్లా. **KVR. SCJC.**

JDRS : 1. కోయి సుబ్బారావు, తండ్రి : రామారావు, వయస్సు : 58 సం.లు, పు॥, హిందూ, లారీ డ్రైవర్, నివాసం : డి.నెం. 2-7/1-14ఎ, 5వ వార్డు, చింతచెట్టు వీధి చివర, సంజీవయ్యనగర్, నిడదవోలు టౌన్, & మండలం, ప.గో.జిల్లా. **KVR. SCJC.**

2. కోయి పుష్పావతి @ సూర్య నాగ పుష్పావతి, భర్త : కోయి సుబ్బారావు, వయస్సు : 55 సం.లు, స్త్రీ, హిందూ, గృహిణి, నివాసం : డి.నెం. 2-7/1-14ఎ, 5వ వార్డు, చింతచెట్టు వీధి చివర, సంజీవయ్యనగర్, నిడదవోలు టౌన్, & మండలం, ప.గో.జిల్లా. **KVR. SCJC.**

వేలం ప్రకటన

వేలం తేది : 22-02-2024

పై నంబరు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDRS తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 22-02-2024 వ తేదీన ఉదయం 10-30లు లగాయతు శ్రీకోర్టు వారిచే వేలం జరుపబడును. కావలసినవారు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును. వేలం షరతులు కోర్టువారి నజారత్ యందు గాని, DHR తరుపు Advocate గారి ఆఫీసులో గాని తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

ప॥గో॥జిల్లా (ప్రస్తుతం తూ॥గో॥జిల్లా), నిడదవోలు సబురి॥లో చేరిన నిడదవోలు మున్సిపల్ Limits నిడదవోలు పట్టణంలో RS No. 828/3రు లో 120 చ॥గ॥ల స్థలం. అందలి Door No. 2-7/1-14A (Old Door No.2-7-35) రు గల RCC Building నకు **హద్దులు : తూర్పు :** 42-6 అ॥ యినపకుర్తి వెంకట్రావు గారి Compound Wall మరియు యిల్లు, **దక్షిణం :** 25 అ॥ మున్సిపల్ రోడ్, **పడమర :** 42.6 అ॥ భావన శీతారామయ్య గారి యిల్లు, **ఉత్తరం :** 26.0 అ॥ కాటం సత్యవతి వగైరాల స్థలం.

యీ హద్దుల మధ్య 120 చ॥గ॥లు స్థలంన్నూ, యిందలి D.No. 2-7/1-14A (Old D.No.2-7-35)రు గల RCC Building అందలి Electrical Service Connection మరియు Other Fittings సహా.

E.C. దాఖలా లావాదేవీలు ఏమీయూ లేవు.

DHR Value : రూ.1,80,000/-

Amin Value : రూ.2,00,000/-

యాగంటి చలపతి రావు, B.Com., B.L., కొవ్వూరు

DHR తరపు అడ్వకేట్. సెల్ : 94404 80154